CS (Main) Exam, 2020

URC-U-TLG

# తెలుగు / TELUGU

## పేపరు I / Paper I

## (సాహిత్యం) / ( LITERATURE )

| నిర్ణీత సమయం : **మూడు** గంటలు | గరిష్ఠ మార్కులు : **250** |
|---|---|
| *Time Allowed : **Three Hours*** | *Maximum Marks : **250*** |

---

### ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

**ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింది పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :**

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

**ఒకటి, ఐదు** ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ **మూడింటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరున క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టి వేయక పోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ, పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

*Word limit in questions, wherever specified, should be adhered to.*

*Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

---

## SECTION A

**Q1.** **క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి. సమాధానం 150 పదాలకు మించరాదు :** *10×5=50*

(a) ప్రాచీన తెలుగు భాషకు ప్రోటో ద్రవిడియన్ భాషకు వున్న సంబంధాన్ని సంఖ్యావాచక పదాల పరిణామం ఆధారంగా వివరించండి. *10*

(b) మూల ద్రావిడం నుండి విడివడిన కాలంనాటి ధ్వనియార్పుల్ని సమీక్షించండి. *10*

(c) తెలుగు భాష ఆధునికీకరణలో ప్రసారమాధ్యమాల పాత్ర గురించి వ్రాయండి. *10*

(d) తెలుగులో ప్రాంతీయ మాండలికాలను పరిచయం చేయండి. *10*

(e) అనువాదాల ప్రయోజనాలను వివరించండి. *10*

**Q2.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.**

(a) తెలుగు భాషా వికాసాన్ని ప్రాఙ్నన్నయ కాలం నుండి వివరించండి. *20*

(b) తెలుగు భాషోద్యమం ద్వారా భాష ఆధునికం కావటానికి ఎలా తోడ్పడిందో వివరించండి. *20*

(c) అనువాదంలో ఎదుర్కోనే జాతీయాల అనువాద సమస్యను సోదాహరణంగా వివరించండి. *10*

**Q3.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.**

(a) తెలుగుపై ఇతర భాషల ప్రాభావాన్ని ఉదాహరణలతో వివరించండి. *20*

(b) తెలుగు వాక్య నిర్మాణ పద్ధతుల్లోని భేదాలను వివరించండి. *20*

(c) తెలుగులో పారిభాషిక పదాల పరికల్పనలోని సమస్యలను చర్చించి పరిష్కారాలు సూచించండి. *10*

**Q4. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.**

(a) ప్రాంతీయ అస్తిత్వ చైతన్య ఉద్యమాల నేపథ్యంలో మాండలికానికి పెరుగుతున్న ప్రాధాన్యతను – భాషా ప్రామాణీకరణకు సమన్వయం చేయటం ఎట్లా – వివరించండి. *20*

(b) వ్యావహారిక భాషా పరిణామాన్ని విశదపరచండి. *20*

(c) అనువాదంలో సాంస్కృతిక సమస్యల్ని చర్చించండి. *10*

## SECTION B

**Q5. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. సమాధానం 150 పదాలకు మించరాదు :** *10×5=50*

(a) నన్నయకు పూర్వం తెలుగు సాహిత్య స్థితిని గురించి వ్రాయండి. *10*

(b) శివకవుల ద్విపద కావ్యాలను పరిచయం చేయండి. *10*

(c) ఎర్రన కృతులను పరిచయం చేసి తెలుగు సాహిత్యంలో ఆయన స్థానాన్ని నిరూపించండి. *10*

(d) తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కథా సాహిత్యం భూమికను విస్తృతని విశదపరచండి. *10*

(e) స్త్రీవాద సాహిత్యంలోని స్త్రీ ఆలోచనా చైతన్యాన్ని వివరించండి. *10*

**Q6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.**

(a) తిక్కన నాటకీయ శిల్పంలోని కవిత్వ తత్త్వాన్ని వివరించండి. *20*

(b) దక్షిణాంధ్ర యుగంలో కావ్యాలు వ్రాసిన స్త్రీల సాహిత్యాన్ని పరిచయం చేయండి. *20*

(c) తెలుగు సాహిత్యం ఆధునికం కావటంలో సంస్కరణ ఉద్యమానికి వున్న ప్రాముఖ్యతను వివరించండి. *10*

**Q7. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.**

(a) ఆంధ్ర మహాభారత రచనకు నేపథ్యంగా వున్న చారిత్రక, సాంఘిక పరిస్థితులను సమీక్షించండి. *20*

(b) అన్నమయ్య కీర్తనలలోని సామాజిక మానవ సంబంధాల సౌందర్యాన్ని వివరించండి. *20*

(c) యక్షగాన ప్రదర్శన రీతిని తెలపండి. *10*

**Q8. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.**

(a) శ్రీనాథుడి కావ్యాలను పరిచయం చేసి పద్యశిల్ప విశిష్టతను చర్చించండి. *20*

(b) ఆముక్త మాల్యదలో శ్రీకృష్ణ దేవరాయల కవిసార్వభౌమత్వాన్ని దర్శించండి. *20*

(c) భావ, అభ్యుదయ కవిత్వ లక్షణాల భేద సాదృశ్యాలను తెలియజేయండి. *10*